మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 16-09-2025 | సంపుటి : 14 | సంచిక :101 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 16-09-2025 | Volume :14 | Issue:101 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## తెలంగాణలో సంచలనం..

### బండి సంజయ్‌పై కేటీఆర్ రూ.10 కోట్ల పరువు నష్టం దావా



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే హైదరాబాద్) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు బిగ్ షాక్ ఇచ్చారు. బండి సంజయ్‌పై రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేశారు. సిటీ సివిల్ కోర్టులో రూ.10 కోట్లకు దావా పిటిషన్ వేశారు కేటీఆర్. ఈ మేరకు కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, డిసెంబర్ 15వ తేదీకి విచారణను వాయిదా వేసింది సిటీ సివిల్ కోర్టు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ పై బండి సంజయ్ వ్యాఖ్యలు చేయడంతోనే ఈ పరువునష్టం దావా వేశారు. ఎమ్మెల్యేల ఫోన్లు, తన కుటుంబసభ్యుల ఫోన్లను కేటీఆర్ ట్యాప్ చేయించారని గతంలో బండి సంజయ్ ఆరోపించారు. బండి సంజయ్ ఆరోపణలపై ఆగస్టులో కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. బండి సంజయ్ నుంచి నోటీసులకు రిప్లై రాకపోవడంతో తాజాగా పరువు నష్టం దావా వేశారు.
కేటీఆర్ ఫిర్యాదులోని ముఖ్యాంశాలు: '2025 ఆగస్టు 8న బండి సంజయ్ తప్పుడు, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఎస్ఐబీ(స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్) దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్, ఆర్థిక అవకతవకలకు నన్ను ముడిపెట్టారు. సంజయ్ వ్యాఖ్యలను పలు టీవీ ఛానెళ్లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ఎక్స్ (ట్విటర్), యూట్యూబ్, గూగుల్, మెటా (ఫేస్‌బుక్/ఇన్‌స్టాగ్రామ్) వంటి సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రసారం అయ్యాయి. ఈ వ్యాఖ్యలు కేవలం పరువుకు భంగం కలిగించడమే కాకుండా.. నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా ఉన్నాయి' అని కేటీఆర్ పేర్కొన్నారు.




# ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే హైదరాబాద్) ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల ప్రతినిధులతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జరిపిన చర్చలు ఫలించాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలంటూ ఇవాళ్టి(సోమవారం) నుంచి ఉన్నత విద్యాసంస్థలు బంద్ చేపట్టాయి. దీంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో భేటీ అయ్యారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత సమస్య పరిష్కారంపై మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలతో మంత్రులు సమావేశం అయ్యారు. ఈ మేరకు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలతో చర్చలు సానుకూలంగా ముగిసినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు. బంద్ విరమణకు ప్రైవేట్ కాలేజీలు అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం నుంచి ఇంజనీరింగ్ కళాశాలలు యథావిధిగా తెరచుకోనున్నట్లు తెలిపారు. అయితే ఈ వారంలో రూ.600కోట్లు, దీపావళికి మరో రూ.600కోట్ల నిధులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద విడుదల చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ హామీ ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉన్నతాధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

## ఆదివాసీ, గిరిజన సంప్రదాయాల ప్రకారమే

# ఆలయ అభివృద్ధి



ములుగు: సెప్టెంబర్ 15 (నమస్తే హైదరాబాద్) పగిడిద్దరాజు, గోవిందరాజు వంశస్తుల ఆచారాలు, సంప్రదాయాల ప్రకారమే మేడారం సమ్మక్క- సారలమ్మ ఆలయ నిర్మాణ పనులు ఉంటాయని మంత్రి సీతక్క తెలిపారు. వెయ్యేళ్ల చరిత్ర గల మేడారం దేవాలయ విశిష్టత మరో వెయ్యేళ్లపాటు వెలుగొందేలా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ మేరకు మేడారం కీర్తి, గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసేలా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాల ప్రకారమే జరుగుతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మేడారంలో పర్యటించి సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణ, అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయానికి కొస్తే డిజైన్ రూపకల్పనలో ఎవరి ప్రమేయం ఉండదు. పూజారులు, స్థానికుల అభిప్రాయం మేరకే డిజైన్లు రూపొందిస్తాం. పూజారుల ఆలోచనల మేరకే ఆయన అభివృద్ధికి అడుగులు వేస్తాం. సమ్మక్క-సారలమ్మ తల్లులపై సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో నమ్మకం ఉంది. తల్లుల దీవెనలతో ఇక్కడి నుంచి పాదయాత్ర చేసి తాను అధికారంలోకి వచ్చినట్టు ముఖ్యమంత్రి ఎన్నోసార్లు చెప్పారు. భక్తులకు మరింత సులభంగా తల్లుల దర్శన భాగ్యం కల్పించేందుకు పూజారుల సూచన మేరకు గుడి విస్తీర్ణాన్ని పెంచుతున్నాం.యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టి మహాజాతర లోపు నిర్మాణాలు పూర్తి చేస్తాం. ఆదివాసీ జాతి బిడ్డగా నేను, సమ్మక్క-సారలమ్మ తల్లుల భక్తుడిగా సీఎం రేవంత్ ప్రత్యేకంగా దృష్టి సారించి మేడారం గుడిని అభివృద్ధి చేస్తున్నాం. మేడారంలో భక్తులకు తల్లుల దర్శనంతోపాటు, వారి త్యాగాల చరిత్రను తెలియచెప్పేలా ఏర్పాట్లు చేస్తున్నాం. త్వరలోనే మేడారంలో రేవంత్ రెడ్డి పర్యటించి అభివృద్ధి పనులకు భూమి పూజ

2లో

# బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్

మంచిర్యాల , ఎప్టెంబర్ 15 (నమస్తే హైదరాబాద్) ప్రధానమంత్రి నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఎక్కువగా పెంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. ఇవాళ (సోమవారం) మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సేవా భారతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగించారు. ప్రతి ఏడాది మోదీ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలు ఇస్తోందని నొక్కిచెప్పారు. ప్రతి ఏడాది ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తోందని గుర్తుచేశారు బండి సంజయ్. మోదీ ప్రభుత్వంలో ఎక్కడా పేపర్ లీక్ కాలేదని... ఎక్కడా ఉద్యోగాలు అమ్ముకోలేదని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు బీజేపీ ప్రభుత్వం అండగా



ఉంటుందని మాటిచ్చారు. భారీస్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఎక్కువగా ఉద్యోగాలు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. కానీ ఫలితం లేదని విమర్శించారు. అక్రమాలు జరుగకుండా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేసే పాలకులు రాష్ట్రంలో లేరని ధ్వజమెత్తారు. గ్రూప్ వన్ కోసం ఎదురుచూస్తున్న అనేకమంది నిరుద్యోగుల ఏజ్ బార్ అయిపోయిందని బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

## నిలిచిపోనున్న ఆరోగ్య శ్రీ సేవలు..

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే హైదరాబాద్) ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో.. తెలంగాణలో మరోసారి ఆ సేవలను నిలిపివేయనున్నట్లు ప్రైవేట్ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ సోమవారం నాడు హైదరాబాద్‌లో ప్రకటించింది. మంగళవారం.. అంటే సెప్టెంబర్ 16వ తేదీ అర్ధరాత్రి నుంచి ఈ సేవలను నిలిపివేయనున్నట్లు వెల్లడించింది. ఆరోగ్య శ్రీ సేవల ద్వారా ప్రైవేట్ ఆసుపత్రులకు రూ.1400 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపింది. ఈ బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని విమర్శించింది. దీనిపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకూ ఎటువంటి సానుకూల ప్రకటన రాలేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో సమ్మె నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. నిధులు లేమి కారణంగా.. హాస్పిటల్స్ నడిపించే పరిస్థితి లేదని ప్రైవేట్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.

2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో కవిత పార్టీ అభ్యర్థి..?

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో ఈ ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణను రూపొందిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందుకోసం కీలక నేతలతో కూడా కవిత సమావేశం అవుతున్నట్లు తెలుస్తోంది. తన ప్లాన్‌లో భాగంగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో తెలంగాణ జాగృతి పార్టీ నుంచి ఓ అభ్యర్థిని బరిలోకి దింపాలని కవిత యోచిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కవితతో జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి. విష్ణువర్ధన్ రెడ్డి ఇవాళ(సోమవారం) ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వీరి భేటీలో పలు

2లో



## మోదీ సమక్షంలో నితీష్..

పూర్ణియా: సెప్టెంబర్ 15 (నమస్తే హైదరాబాద్) బిహార్ అసెంబ్లీ ఎన్నికలను ఈసీ ప్రకటించేందుకు మరో పక్షం రోజులే ఉండగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ రాష్ట్రంలో సోమవారం నాడు పర్యటించారు. ఈ ఏడాది ఆయన బిహార్‌లో పర్యటించడం ఇది తొమ్మిదో సారి. ప్రధానిగా ఆయన రాష్ట్రంలో పర్యటించడం ఇది 55వ సారి. గతంలో ఏ ప్రధాని రాష్ట్రంలో ఇన్నిసార్లు పర్యటించినది లేదు. ఈసారి రూ.36,000 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను పూర్ణియాలో ప్రధాని ప్రారంభించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మరోసారి గెలిస్తే నితీష్‌ను సీఎం చేసే విషయంలో ప్రధాని ఎలాంటి ప్రకటనా చేయకుండా సంయమనం పాటించారు. అయితే నితీష్ మాత్రం ప్రధానమంత్రి పట్ల తన విధేయతను చాటుకున్నారు. గతంలో పార్టీలు మార్చి తప్పిదాలు చేశానని, ఇకెంతమాత్రం అలా చేసేది లేదన్నారు. ఎన్డీయేతోనే ఉంటానని మోదీకి భరోసా ఇస్తున్నానంటూ ఆయనకు ముకుళిత హస్తాలతో తెలియజేశారు. నితీష్ కుమార్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లారని మోదీ తన ప్రసంగంలో ప్రశంసించినప్పటికీ నితీష్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించకుండా గుంభనగా వ్యవహరించారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో డబుల్ గ్రోత్ సాధ్యమవుతుందని మోదీ అన్నారు. బంగ్లాదేశ్ నుంచో నేపాల్ నుంచే అక్రమంగా ఇక్కడకు వచ్చి సెటిల్ అయిన వారు స్థానికుల ఉద్యోగులను కొల్లగొడుతున్నారని, అక్రమ వలసదారులు ఈ దేశాన్ని విడిచిపెట్టాల్సిందేనని

2లో



## ఆదివాసీ, గిరిజన సంప్రదాయాల ప్రకారమే ఆలయ అభివృద్ధి: మంత్రి సీతక్క..

చేస్తారు. పూజారులు చెప్పినట్లే నడుచుకుంటున్నాం. ఎక్కడా బయట వ్యక్తుల ప్రమేయం ఉండదు. తప్పుడు ప్రచారం చేస్తే తల్లుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుంది' అని చెప్పారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో కవిత పార్టీ అభ్యర్థి..?

కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అరగంటకు పైగా మంతనాలు సాగినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఉప ఎన్నికలో విష్ణువర్ధన్ రెడ్డిని పోటీకి దించే యోచనలో కవిత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.కాగా, కవితను కలిసిన అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దసరా వేడుకలకు మాత్రమే కవితను ఆహ్వానించానని క్లారిటీ ఇచ్చారు. ఈ వేడుకలకు హాజరు కావాలని ఆమెకు ఆహ్వాన పత్రికను అందజేశానని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, ఈ ఏడాది బతుకమ్మ సంబరాల సందర్భంగా కవిత తన పార్టీ పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

## మోదీ సమక్షంలో నితీష్..

అన్నారు. కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితిన్ రామ్ మాంఝీ సైతం ప్రధాని సభలో పాల్గొన్నారు.

## నిలిచిపోనున్న ఆరోగ్య శ్రీ సేవలు..

బిల్లులు పొందాల్సిన జాబితాలో దాదాపు 400 హాస్పిటల్స్ ఉన్నట్లు సమాచారం. గత ఏడాదిగా హాస్పిటల్స్‌కు ప్రభుత్వం నగదు చెల్లించడం లేదని యాజమాన్యాలు వాపోతున్నాయి. అయితే ఈ అంశంపై ఆగస్టు 31వ తేదీనే ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశామని హాస్పిటల్స్ యాజమాన్యం తెలిపింది. ఆ రోజు అర్ధరాత్రి నుంచే సేవలు బంద్ చేస్తామని ప్రభుత్వాన్ని స్పష్టం చేశామని.. దీంతో ఆరోగ్య శాఖ మంత్రి రంగంలోకి దిగి ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపింది. అయినా ఇప్పటివరకూ నిధులు రాకపోవడంతో సమ్మెకు దిగబోతున్నట్లు వెల్లడించింది.కానీ రెండు వారాలు గడిచినా.. ఆ నిధులు ఇప్పటి వరకు విడుదల చేయలేదని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సేవలను నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఏడాది జనవరిలో సైతం ఇదే విధంగా ఆరోగ్య శ్రీ సేవలను సదరు అసోసియేషన్ నిలిపివేసిన విషయం విదితమే.


## సోమిరెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించిన ఎంపీడీవో సురేష్ కుమార్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సోమిరెడ్డి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండు నెలలుగా వేతనాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఉ ఒడడంతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న. దేవరుప్పుల మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఏలేటి సోమిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంపీడీవో సురేష్ కుమార్, సూపరిడెంట్. సీనియర్ అసిస్టెంట్, పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ , ఈజీఎస్ స్టాఫ్ కలిసి మౌనం పాటించి సంతాపం తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, తదితరులు,పాల్గొన్నారు,

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ప్రజల క్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ కి చెందిన సబిత కు రూ.1,48,000/- ,వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీ చెందిన మాచర్ల భద్రయ్య రూ. 28,000/- ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే గాంధీ వివేకానందనగర్ లోని ఆయన నివాసంలో లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.



# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం....

### 3 నమో యువ రన్ పోస్టర్ ఆవిష్కరించిన వనిపల్లి శ్రీనివాసరెడ్డి ,రవికుమార్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** సేవా పక్షం %-% 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీదు బండ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సేవా పక్షం జిల్లా కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా యువ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టనున్న నిషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 3%ఎ% నమో యువ రన్ పోస్టర్ ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు సేవా పక్షం 2025 కార్యక్రమాలు ప్రతి బూత్ స్థాయికి చేర్చాలని, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో బిజెపి పట్ల నమ్మకాన్ని పొందించాలన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ సేవా పక్షం కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రజలకు చేరువ కావడానికి ఒక అవకాశమని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మూల అనిల్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి, కార్యదర్శులు దుర్గాప్రసాద్, మణిభూషణ చారి, మాణిక్ రావు, కోశాధికారి కృష్ణంరాజు, సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ కుమార్ యాదవ్



, డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, బి జె వై ఎమ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** నడిగడ్డ తండా, సుభాష్ చంద్ర బోస్ నగర్, ఓంకార్ నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా లో నెలకొన్న పలు సమస్యలపై స్వామి నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, కస్టోడియన్ ఎనిమి ప్రాపర్టీ డిప్యూటీ సెక్రటరీ ముంబాయి, సెక్రెటరీ అశోక్ కుమార్ , సీఆర్పీఎఫ్ సెకండ్ కమాండెంట్ అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి,ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ వెంకారెడ్డి, డీసీ శశిరేఖ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నడిగడ్డ తాండాలో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నడిగడ్డ తాండా, సుభాష్ చంద్ర బోస్ నగర్, ఓంకార్ నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నడిగడ్డ తండా , సుభాష్ చంద్రబోస్ నగర్, ఓం కార్ నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, రోడ్లు డ్రైనేజీ, మంచి నీటి సరఫరా, బస్తీ దవాఖాన, వీధి దీపాలు మొదలైన మౌలిక వసతులు కల్పించామని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడలేదని అన్నారు. వారం రోజుల్లో సమగ్ర నివేదిక అందిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, ఎలక్ట్రికల్ , పారిశుద్ధ్య విభాగం, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ఆన్లైన్ సేవలను సిఎస్సి కి కేటాయించాలి

### రాపెల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. టిసి వీడి ఎస్ఎస్

**జనగాం (నమస్తే హైదరాబాద్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ఆన్లైన్ సేవలను మా యొక్క కామన్ సర్వీస్ సెంటర్ సిఎస్సి కి కేటాయించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపెల్లి వెంకటేశ్వర్లు, జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.

గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి మా యొక్క సిఎస్సి సెంటర్లో గత తొమ్మిది పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు మరియు కొన్ని రాష్ట్ర సర్వేలకు సంబంధించిన సేవలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి సంబంధించినటువంటి నూతన సంక్షేమ పథకాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ మా యొక్క సెంటర్లలో ఆన్లైన్ సర్వీసులు అందిస్తా ఉన్నాం.

అలాగే మా సెంటర్ ద్వారా మాకు స్వయం ఉపాధి చేసుకుంటూ ఉన్నాం తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు ఆన్లైన్లో మా సిఎస్సి సెంటర్లకు కేటాయించినట్లయితే అధిక మొత్తంలో ప్రజలు గ్రామీణ స్థాయి వరకు చేరుకునే అవకాశం ఉంటుంది అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ఆశయం కూడా నెరవేరుతుందని అట్టి సంక్షేమ పథకాలను వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అట్టి ఆన్లైన్ సర్వీసులను మా యొక్క సిఎస్సి సెంటర్ కు కేటాయించాలని సోమవారం వినతిపత్రాన్ని సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిలయన్స్ డే రోజు అందజేయడం జరిగింది. ఈ



యొక్క కార్యక్రమంలో టిసివిడిఎస్ఎస్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొన్నే రామకృష్ణ, వగలబోయిన కృష్ణ, జిల్లా వి ఎల్ ఈ ఎస్ అనుపమహేందర్, తీగల అశోక్, భాష పాక విష్ణు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ముఖ్యఅతిథిగా హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ్ లక్ష్మి.షాది ముబారక్. సీఎం సహాయనిది చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని



అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల క్షేమం కొరకు సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అదే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల కన్న ముందు చెప్పిన మాట ప్రకారం సంక్షేమ ఫలాలు అమలు చేయడం జరిగింది. 10 లక్షలకు ఆరోగ్య బీమా. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. 200యూనిట్లు ఉచిత కరెంటు. 500 కే గ్యాస్ సిలిండర్. రెండు లక్షల రుణమాఫీ. రైతు భరోసా. ఇందిరమ్మ ఇండ్లు. పేద కుటుంబాలకు 6 కిలోల సన్న బియ్యం. కొత్త రేషన్ కార్డులు, ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో సురేష్ కుమార్, ఎమ్మార్వో అండాలు , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, జిల్లా నాయకులు ధర్మారెడ్డి , ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, రెడ్డి రాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ స్వాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల పరిరక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా బరిగెల ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నిక



**హనుమకొండ, సెప్టెంబర్ 15 (నమస్తే హైదరాబాద్ ):** మాదిగ హక్కుల పరిరక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా బరిగెల ప్రకాష్ కి నియామక పత్రాన్ని ఎం హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ హక్కుల పరిరక్షణ సమితి సంఘం బలోపేతంలో భాగంగా అన్ని జిల్లాలలో నూతన కమిటీలు పూర్తి స్థాయిలో నియామకాలు చేపట్టినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షలు దళితులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరిగెల ప్రకాష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో జిల్లా అధ్యక్షులు గా పదవి ఇచ్చినందుకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ ధన్యవాదములు తెలుపుతూ జిల్లాలో సంఘాన్ని సంఘ నిర్మాణానికి నా వంతు కృషి చేస్తానని సంఘముకు చెడ్డపేరు రాకుండా చూసుకుంటానని అన్నారు.

## రాందేవ్ రావు హాస్పిటల్ సిబ్బందిని వరించిన పురస్కారాలు





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** లక్ష్మి కమలాకర్ కి జీవిత సాఫల్య పురస్కారం, కల్పనా మంతెనకి సుసరుత సేవ రత్న పురస్కారం, శ్రవణ్ రెడ్డీ ని వరించిన బెస్ట్ ఫార్మసీ మెయింటెనెన్స్ అవార్డు ల తో ఈ ముగ్గురిని సన్మానించిన యాక్ట్ నౌ ఫౌండేషన్.

గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్,భారత దేశ మొత్తం లో 700 మంది రేఖి థెరపీస్ట్ ల ను తయారు చేయడమే కాకుండా, 11 మంది ని గ్రాండ్ మాస్టర్ ల ను తయారు చేసారు.కుటుంబ భాద్యతలని, వృత్తి బాధ్యతలను సమానం గా పోషిస్తున్నారు

వీరిని సత్కరించటం మమ్మల్ని మేము సత్కరించటం గా భావిస్తున్నాం.కల్పనా మంతెన రాందేవ్రావు హాస్పటల్ లో గత 15 సంవత్సరాలు గా సమాజానికి అత్యున్నతమైమ సేవల్ని అందిస్తున్నారు.సమాజం లో అట్టడుగు వర్గాలకి అత్యున్నతమైన మెడికల్ వైద్య పరమైన సహాయ సహకారాలని, స్కూల్ హెల్త్ ప్రోగ్రాము ని నిరవధికంగా కొనసాగిస్తున్నారు. వీరికి అబ్దుల్ కలం పేరుమీద అవార్డు ని ప్రదానం చేయడం జరిగింది.నల్ల శ్రవణ్ కుమార్ రెడ్డీ గత 18 సంవత్సరాలుగా రాందేవ్ రావ్ ఆసుపత్రి లో అత్యున్నతమైన ఫార్మసీ సేవలు అదించడమే కాకుండా అనేక మందికి అన్నదానం, రక్త దానం, అత్యవసర పరిస్థితి లో ఉన్న (%వఎవతీస్త్రవఅఎఎ%) రోగులకి సేవచేయడం ద్వారా శ్రవణ్ రెడ్డీ కి ఈ అవార్డు ని ప్రధానం చేయడం యాక్ట్ నౌ ఆర్గనైజషన్ వారు అత్యంత గౌరవ పురస్కారం గా భావిస్తున్నారు.

లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ తనకు జీవిత సఫల్య పర్సుకారాన్ని ఇచ్చిన యాక్ట్ నౌ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

కల్పనా మంతెన మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడం ద్వారా తన భాద్యత మరింత పెరిగిందని రాందేవ్ రావ్ ఆసుపత్రి సేవలను కూకట్ పల్లి ప్రాంతానికే కాకుండా మిగతా పరిసర ప్రాంతాలకు విస్తరించాలని తెలిపారు.

శ్రవణ్ రెడ్డీ మాట్లాడుతూ సమాజం పట్ల మరింత భాదతాయూతం గా ప్రవర్తిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమానికి డాక్టర్ కమలాకర్, డాక్టర్ యోబు, సరస్వతి,శోభా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

ఈ కార్యక్రమం లో యాక్ట్ నౌ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె ఎస్.మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 77 మంది ప్రతినిధులను సత్కరించడం జరిగింది.

## మోడల్ స్కూల్లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



**తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అనంతారంలో సోమవారం జాతీయ హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందీ దివస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందీ ఉపాధ్యాయులు సుల్తానా బేగం, వెంకటయ్యలు పాఠశాలలో ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ ఆదేశానుసారం వైస్ ప్రిన్సిపల్ క్రాంతి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్హో మాట్లాడుతూ భారత రాజ్యాంగం సెప్టెంబర్ 14న హిందీని జాతీయ భాషగా గుర్తించినందున ఈరోజు నా దేశవ్యాప్తంగా ప్రతి పాఠశాలలో హిందీ భాషను ప్రోత్సహించడానికి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. హిందీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, హిందీ భాష యొక్క ప్రాముఖ్యత, దాని గొప్పతనం భారత రాజ్య భాష హిందీ దేశానికి ఎంత ఎంత కీలకమో వివరించారు. అలాగే భిన్న భాషలను గౌరవిస్తూ భారతీయ సంస్కృతి మరియు ఐక్యతను కాపాడేందుకు హిందీ నేర్చుకోవడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల యొక్క ఉపన్యాసాలు మరియు నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లోని అన్ని పార్కులకు మహర్దశ : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

### కోటి రూపాయల ప్రతిపాదనలు చేసిన కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, సెప్టెంబర్ 15 ( నమస్తే హైదరాబాద్)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ తో కలిసి డివిజన్లోని పలు కాలనీల లోని పార్కులను సందర్శించి మంజూరైన పనులను పర్యవేక్షిస్తూ కొత్త పనులకు మంజూరు చేయాలని కోరారు.

బాలాజీ ఎన్క్లేవ్ కాలనీ పార్కులో కాంపౌండ్ వాల్ కు మరమ్మత్తు, వాల్ పెయింటింగ్, అదేవిధంగా నూతన గేట్, వాటర్ బోర్ ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. బాలాజీ ఎంక్లేవ్ లోని ఫ్రీడమ్ పార్కులో మంజూరైన వాకింగ్ ట్రాక్, బెంచీలని, ప్రహరీ గోడని వెంటనే కాంట్రాక్టర్ తో పనులను పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు. నార్త్ కళ్యాణపురిలో కాలనీలో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్ ను పార్కు బయటకి షిఫ్ట్ చేయాలని , మంజూరైన వాచ్ మెన్ రూమ్, టాయిలెట్స్ ని వెంటనే కాంట్రాక్టర్ తో చేపియాల్సిందిగా కోరుతూ, పార్కులో ఆకతాయిలు గంజాయి సేవిస్తున్నారని పార్కులో ఉన్న మొక్కలను, ఓపెన్ జిమ్ పరికరాలను విరగొట్టిన విషయాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్లి పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. కళ్యాణపురి పార్కులో జిమ్ ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేయాలని, బ్యాంక్ కాలనీ పార్కులో వాచ్మెన్ రూమ్, సీసీ కెమెరాలు, చిల్డ్రన్ ప్లేకుమెంట్ ని, టాయిలెట్లను ఈశాన్యం మూల నుంచి తొలగించి వేరే మూలకి మార్చాలని,బాలాజీ ఎంక్లేవ్ రాఘవేందర్ నగర్ కాలనీలో ఆనుకొని ఉన్న పార్కులో వాకింగ్ ట్రాక్, గజబు, బెంచీలు ఓపెన్ జిమ్, ప్లే టేబుల్స్ ని ఏర్పాటు చేయాలని కోరారు.

హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ పార్కులలో కావాల్సిన నూతన ప్రతిపాదనలను వీలైనంత తొందరలో మంజూరు చేయిస్తానని మంజూరైన పనులను వెనువెంటనే కాంట్రాక్టర్లతో పూర్తి చేయిస్తానని తెలిపారు.

కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ ను సత్కరించి బాలాజీ ఎంక్లేవ్ పార్కులో నూతన గజబోని ,గార్డెన్ గ్రాస్ ని, నూతన బెంచీలను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,కోకొండ జగన్, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వలి, నార్త్ కళ్యాణపురి అధ్యక్షులు శివారెడ్డి, కళ్యాణపురి సెక్రటరీ వికాస్ , బ్యాంకు కాలనీ అధ్యక్షులు గఫూర్ కార్యదర్శి సందీప్ భూషణ్, వెంకటేశం కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## కార్మికులకి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** మేడ్చల్ జిల్లా మౌలాలి ఇండస్ట్రీ ఏరియా పరిధిలోని ఆదిత్య పెబ్సిల్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీ లో సెక్యూరిటీ గార్డ్స్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్న సెక్యూరిటీ కార్మికులు మత్తులా, మున్నిలాల్, కుమార్, అజయ్, కమల్, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది. సెక్యూరిటీ గార్డ్స్ ఐదుగురు కార్మికులకు రావలసిన గత సంవత్సరం 2024, లో ఐదుగురికి కలిపి మొత్తం 1,20000/- "ఒక్క లక్ష ఇరవై వేలు" వేతనం ఇవ్వాల్సి ఉండగా ఆదిత్య పెబ్సిల్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ సర్వీస్ కాంటాక్ట్, భీమ్ సింగ్, శ్రీ యదవ్, వేతనం ఇవ్వకుండా సెక్యూరిటీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవాడు. సెక్యూరిటీ కార్మికులకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారు అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్స్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన ఆదిత్య పెబ్సిల్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీలు ముత్తుల, మున్నిలాల్,కుమార్,అజయ్,కమల్ లకు గత సంవత్సరం "ఒక్క లక్ష ఇరవై వేల" వేతనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన వేతనం ఇప్పించడం జరిగింది. సెక్యూరిటీ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ ఓ.యూ. క్యాంప్ బస్తీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కంది శ్రవణ్ రెడ్డి

### - ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తా



**ఉప్పల్, సెప్టెంబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ లో హబ్సిగూడ ఓ.యూ. 3,4,5వ క్యాంప్స్ బస్తి లో వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతూ బస్తీలకు వెళ్ళే రహదారులు ఇబ్బందికరంగా మారడంతో బస్తీ యువకులు అందరూ కలిసి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకురావడం తో వారి సమస్య పట్ల స్పందించి సోమవారం ఆయా ప్రాంతాల్లో ఆయన పర్యటించి వారి సమస్యలు తెలుసుకోవటం జరిగింది.బస్తి సమస్యలను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని వారికి మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ , డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా), సీనియర్ నాయకులు జావిద్ , హబ్సిగూడా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్, సాయికిరణ్, అస్లాం, ఇర్ఫాన్ ఖలీమ్, అల్తాఫ్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైమరీ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ఫ్లోరింగ్ నిర్మించిన నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** కేపీహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ -2 అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మీనా కుమారి తమ పాఠశాల విద్యార్థులకు సౌకర్యార్థం పాఠశాల ప్రాంగణంలో ఫ్లోరింగ్ కొరకై కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ , నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ని కోరగా వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ వారి ఆర్థిక సహాయంతో ఫ్లోరింగ్ నిర్మించి సోమవారం అసోసియేషన్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా ప్రారంభింపబడినది. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ బిల్డర్ అసోసియేషన్ వారు ప్రతి ఏటా చేసే సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఫ్లోరింగ్ నిర్మించబడినదని, విద్యను బోధించే ఒక వాలంటరీ సంవత్సరం పాటు జీతభత్యం అసోసియేషన్ ద్వారా అందజేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి .లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ కె .వి .ప్రసాద్ రావు, ట్రెజరర్ కొర్రపాటి సుభాష్ బాబు మరియు సభ్యులు డి . కోటేశ్వరరావు, ఎం . పవన్ నాయుడు, కే . లక్ష్మీపతి రాజు, పేరలి ఏబు, కే .శ్రీనివాసరావు మట్ట రమేష్ , కట్ట



వెంకట్రావు, అద్దంకి సురేష్, ఎన్ దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

-రూ.1 కోటి తో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం





**ఉప్పల్, సెప్టెంబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ హిల్స్ కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 93లక్షల తో సీసీ రోడ్లు 7లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను ఏ.ఈ. రాజ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.ఉప్పల్ హిల్స్ 40 ఫీట్ రోడ్డు నుండి హనుమాన్ దేవాలయం వరకు 65 లక్షలతో తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ.ఈ. రాజ్ కుమార్ . దుర్గం నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ స్వామి,ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్,ఎం సుధాకర్ రెడ్డి,టి విజయ సింగ్ , ఈ మహేందర్
టి శ్రీనివాస్ రెడ్డి,ఏ రవి , జి కొమురయ్య , వెంకటేష్ గౌడ్,ఏ బిక్షపతి ,ఏ రాజు ,ఎండి హుస్సేన్ , పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ సలహాదారులు కానవత్ శంకర్ నాయక్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కంది శ్రవణ్ రెడ్డి

ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేసిన శ్రవణ్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ జి. జి. కాలనీ సీనియర్ నాయకులు, ఎన్.జి. ఆర్. ఐ. మెట్రో ఆటో యూనియన్ సలహాదారులు కానవత్ శంకర్ నాయక్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మేడ్చల్-మల్కాజిగిరీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. శంకర్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ , డివిజన్ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మా), హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ విఎచ్ పి ఎస్ మహా ధర్నా



**నమస్తే హైదరాబాద్ (ఘట్కేసర్) :** ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఘట్కేసర్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెన్షన్ దారుల పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ వెంటనే



అమలు చేయాలని పిలుపునిచ్చారు, ప్రభుత్వం పెన్షన్లు పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే, ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తున్నారు అనంతరం తాసిల్దార్ గారికి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మొక్క ఉపేందర్ గౌడ్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులూ నగ్గ శివ మాదిగ, వికలాంగుల నాయకులూ బాలనర్సింహా , అంజి , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుండె ఉపేందర్ , ప్రధాన కార్యదర్శి జమ్మిగారి గణేష్ , గంగి వంశీ , ఐతా సాయిలు , వి ఎచ్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలి-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ నీ కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల నియోజకవర్గ పరిధిలోరైతులకు యూరియా సరఫరా చేసిన తీరు,సాగుకు సరిపడ యూరియా అందుతున్న తీరుపై సమీక్షించారు.ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం లో రైతు సాగుకు రైతులకు సరిపడా యూరియా అందేలా, రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ని ఎమ్మెల్యే కోరారు.

# జర్నలిస్టు సాంబ పై అక్రమ కేసులు ఎత్తివేయాలి..

## డీజీపీ ని కలిసిన టియుడబ్ల్యూజే నేతలు






**నమస్తే హైదరాబాద్ (హైదరాబాద్) :**ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తున్న జర్నలిస్టులపై కక్ష పూరితంగా కేసులు పెట్టడం దుర్మార్గం అని టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్ అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1) ఏ మీడియా స్వేచ్ఛ హక్కును హరించే దిశగా ఇటు ప్రభుత్వం అటు పోలీసులు ఇలాంటి అక్రమ కేసులు బనాయించి జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో యూరియా కోసం పడుతున్న ఇబ్బందులను రిపోర్టు చేస్తున్న ఖమ్మం జిల్లా టి.న్యూస్ బ్యూరో చీఫ్ సాంబశివ రావు పై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మారుతిసాగర్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్ లు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టు సాంబశివ రావు పై అక్రమ కేసుకు నిరసనగా సోమవారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం రాష్ట్ర డీజీపీ జితేందర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి.న్యూస్ ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ ఈ సాంబశివరావు పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఆయనపై నాన్ బెయిలబుల్ సెక్షన్ నమోదు చేశారని డీజీపీకి తెలిపారు. తాను కేసు వివరాలు తెలుసుకొని, సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని డీజీపీ తనను కలిసిన జర్నలిస్టు సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ట్యాంక్ బండ్ వద్ద నిరసన తెలిపి, డీజీపీని కలిసిన వారిలోయూనియన్ రాష్ట్ర కోశాధికారి పి. యోగానంద్, యార నవీన్ కుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాకేశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాబురావు, రాష్ట్ర నాయకులు సూరజ్ భరద్వాజ్, శివారెడ్డి, శ్రీధర్ ప్రసాద్, భాస్కర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్,అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి పొంగులేటిని కలిసి వినతిజర్నలిస్టు సాంబశివరావు పై నమోదు చేసిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టి యు డబ్ల్యూ జే నాయకులు సచివాలయంలో కలిసి కోరారు. దీనిపై స్పందించిన మంత్రి ఒకటి రెండు రోజుల్లో దీనిపై పూర్తి వివరాలు తెలుసుకొని జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చూస్తారని హామీ ఇచ్చారు.

# ఘనంగా వై సి పి కార్య కర్త రఫీ పుట్టినరోజు వేడుకలు

పాల్గొన్న మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి, వైసిపి నాయకులు





**నమస్తే హైదరాబాద్ :** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, మహమ్మద్ రఫీ జన్మదినం సందర్భంగా తనకల్లు మండలంస్థానిక సంజీవరెడ్డి మిషన్ నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమ లో పాల్గొన్న, తనకల్లు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు ,మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి , దేశాయ్ సంజీవరెడ్డి, విజయలక్ష్మి, దేశాయి భక్తవత్సల రెడ్డి, అబ్దుల్ కలాం, బాల్ రెడ్డి, శివరాం రెడ్డి, హరినాథ్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,ఇక్బాల్,ప్రకాష్, బండి సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణ, డీలర్ నరసింహులు, అఖిలేష్ రెడ్డి, రమణారెడ్డి, రమణమ్మ, సాలెమ్మ, కుమార్, జయమ్మ, లక్ష్మన్న, ఖాజా, ఓబులేషు, చంద్ర, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక దందాను అరికట్టాలి. అంటూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా...



**నమస్తే హైదరాబాద్ :** మార్కాపురం డివిజన్ కేంద్రంలో కూటమి నేతలు ఇసుక దందా చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సోమయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పాత బస్టాండ్‌లో భవన నిర్మాణ కార్మికులతో ధర్నా నిర్వహించిన ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఉచిత ఇసుక హామీ ఇచ్చిన కూటమి నేతలు ఇప్పుడు లారీ యజమానులను బెదిరించి టన్ను 800 రూపాయలకు కొనుగోలు చేసి, 1400కి అమ్ముతూ కోట్లు సంపాదిస్తున్నారని విమర్శించారు. ఇసుక కొరత, అక్రమ దందా తక్షణం ఆపి ప్రజలకు ఉచిత ఇసుక ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు, కార్మికులు పాల్గొన్నారు....

## దుబాసి లక్ష్మి నర్సమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు...





**నమస్తే హైదరాబాద్ :** ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బాంబే క్లాత్ స్టోర్ షాపింగ్ హాల్ యజమాని ఎమ్మెల్యే మిత్రుడు దుబాసి రమేష్ తల్లి గారైన దుబాసి లక్ష్మి నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు..... ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుపిన్నింటి అనిల్ రావు, ములుగు మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవిందు నాయక్, భవానీ ప్రసాద్ తోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

## వెంకట్రావుపల్లి గ్రామంలో నాలుగవ రోజు

# ఘనంగ జరిగిన బొడ్డెమ్మ సంబరాలు



**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట:-వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో బొడ్డెమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. బొడ్డెమ్మ అనేది తెలంగాణలో ఒక సంప్రదాయ రకమైన పండుగ ప్రధానంగా యువతులు జరుపుకుంటారు. బర్డే అనే పదం చిన్నమ్మాయి అని అనువదిస్తుంది. మరియు బతుకమ్మ మాతృత్వాన్ని ప్రతిబింబించే పండుగలాగా తెలంగాణలో పెరుగుతున్న ఆడవారి సారాంశానికి ఈ పండుగ అంకితం చేయబడింది. బొడ్డెమ్మ మట్టితో పూలతో సంబంధం ఉన్న పండుగ. బతుకమ్మ పండుగ 9 రోజుల ముందు బొడ్డెమ్మ పండుగను ఇలా జరుపుకుంటారు పుట్ట మట్టిని తెచ్చి పీట మీద పుదించి ఎర్రమట్టితో అలికి తెల్లాపిండితో ముగ్గు వేసి గౌరమ్మని చేసి రోజుకో నైవేద్యం పెట్టి ఆడవారందరూ కలిసి బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆటలాడుతారు. ఇలా ఏడాదికి ఒకసారి చేస్తే దేవాను దేవతలు మన ఇళ్లకు వస్తారని తెలంగాణ ప్రజల నమ్మకం. ఇందులో భాగంగా వెంకట్రావుపల్లి గ్రామంలో బొడ్డెమ్మ సంబరాలు మహిళలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో పాల్గొన్న మహిళలు మల్లూరి అంజమ్మ,ఆకుల కనుకమ్మ, నాల్లం యమున, నాల్లం సంధ్య, ఆరకాల సుశీల, నాల్లం యాకలక్ష్మి, నాల్లం లక్ష్మి, కుల్ల పావని, గొట్టం నవీన, బొల్లం భాగ్య, మంద అనిత, చెన్న యాకమ్మ, కత్తుల పుల్లమ్మ, దాకూరి పద్మ, మద్యబోయిన పుషమ్మ, నాంచారి వెంకటలక్ష్మి, బొల్లం యాకలక్ష్మి, వంగపల్ల రజిత, బైకాని పద్మ, ముక్కాల ఎల్లమ్మ, గడ్డం భాగ్యమ్మ, వంగపల్ల సోనీ, చీకటి యశోద, బొంపల్లి చంద్రకళ,





ఆకుల ప్రమీల, బొల్లం యాకలక్ష్మి, బొల్లం మంజుల, మాద అనిత, గొట్టం భాగ్యమ్మ, బొల్లం అర్చన, మిట్టపల్లి వరలక్ష్మి, ఆకుల ఉపేంద్ర, మిట్టపల్లి యాదమ్మ, ఆకుల ఉపేంద్ర, బూడిద హేమలత తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాల కారణంగా నేల ఓరిగిపోయిన శివాలయమర్రి చెట్టు అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ మార్నేని....

**అటవీశాఖ, దేవాదాయశాఖ, పర్యావరణ నిపుణులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నాగరాజు..**





**నమస్తే హైదరాబాద్ :** ఐనవోలు మల్లిఖార్జున దేవాలయ సమీపం లోని దాదాపు 100 ఏండ్ల చరిత్ర కలిగిన శివాలమర్రి చెట్టు గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా నేలకు ఓరిగిపోవడంతో చెట్టు వేర్లు బయటపడిపోయాయి. ఈ పరిణామాన్ని గమనించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు నేడు క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

"ఈ శివాలమర్రి చెట్టు దాదాపు శతాబ్ద కాలం చరిత్ర కలిగి, ఐనవోలు దేవాలయ పరిసరాలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ చెట్టును రక్షించేందుకు అటవీశాఖ, దేవాదాయశాఖ, పర్యావరణ నిపుణులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం. ప్రజల విశ్వాసాలకు అనుసంధానమైన ఈ వృక్షాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని అన్నారు. అకాల వర్షాలతో ఈ చెట్టు నష్టపోవడం విచారకరం. దీన్ని రక్షించేందుకు అవసరమైన సాంకేతిక చర్యలు, ఆధునిక పద్ధతులు అనుసరిస్తాం. శతాబ్దాల వృక్ష సంపదను కాపాడటం కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం అని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు... ఈ సందర్భంగా ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ఐనవోలు మండల అధ్యక్షుడు కత్తి సుధీర్, యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్ ధర్మకర్తలు, మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....





## వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా ఎస్.సమ్మయ్య



**నమస్తే హైదరాబాద్ :**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ (ఎఫ్.ఏ.సీ) గా ఎస్. సమ్మయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో కమిషనర్ గా ఉన్న సుధీర్ బాబు బదిలీ లో హైదరాబాద్ సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి రావడంతో వెళ్ళిపోయారు. దీంతో వరంగల్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా పని చేస్తున్న సమ్మయ్య ను అదనంగా ఈ బాధ్యతలను అప్పగిస్తూ తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ టి. కె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ సమావేశం.

### పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల సంఘాలు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్, ఉద్యమకారుల ఐక్యవేదిక అన్ని సంఘాలు.





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ లో టీ.జే.ఎస్ రాష్ట్ర కార్యాలయంలో ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో జరిగిన "తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ సమావేశం". ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం పోరాడుతున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘాలు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్, ఉద్యమకారుల ఐక్యవేదిక అన్ని సంఘాలు పాల్గొన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఉద్యమకారులు అవమానాలు ఆర్థిక ఇబ్బందులు గురించి తమ ఆవేదనను ఉద్యమకారులు తెలియజేశారు. షాద్నగర్ ఉద్యమ నాయకుడు తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి. ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు, 250 గజాల ఇంటి స్థలం మంజురు చెయ్యాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్, చీమ శ్రీనివాస్, పల్లె వినయ్ కుమార్ , దారా సత్యం, అజయ్ మరియు తెలంగాణ ఉద్యమకారులు టీజీ శ్రీనివాస్, యాదగిరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## ఎవరు విడాకులు తీసుకొన్నా నాతో పెళ్లి అని రాసేవారు.. మీనా కామెంట్స్..

సీనియర్ హీరోయిన్ మీనా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. చైల్డ్ ఆర్టిస్టుగా సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు.. ఆ తర్వాత కథానాయికగా ప్రశంసలు అందుకుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో స్టార్ హీరోస్ అందరి సరసన నటించి మెప్పించింది. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సొంతం చేసుకుంది. ఒకప్పుడు కథానాయికగా రాణించిన మీనా.. ఇప్పటికీ సినిమాల్లో యాక్టివ్ గా ఉంటుంది. సీనియర్ హీరోలకు జోడిగా నటిస్తుంది. ఇదెలా ఉంటే.. తాజాగా విలక్షణ నటుడు జగపతి బాబు జయమ్ము నిశ్చయమ్మురా కార్యక్రమానికి అతిథిగా హాజరై తన కెరీర్ విషయాలు పంచుకుంది.కృష్ణ, రజినీకాంత్ ఇద్దరికీ తాను కూతురుగా, హీరోయిన్ గా నటించినట్లు చెప్పారు. అలాగే చాలా మంది నిర్మాతలు ఫ్లాపులో ఉన్నామని.. తక్కువ డబ్బుతో సినిమా చేస్తున్నామని తనను సంప్రదించేవారని తెలిపింది. అందుకు తాను కూడా సరేనని చెప్పానని.. అలాంటి చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయని తెలిపింది. మీనా మాట్లాడుతూ.. “”సినిమాలు సూపర్ హిట్ అయిన తర్వాత నన్ను మర్చిపోయేవారు. ఎప్పుడూ ఇలాగే జరిగేది. కెరీర్ లో వరుసగా అవకాశాలు వస్తున్నప్పుడే పెళ్లి చేసుకున్నాను. ఆ తర్వాత పాప పుట్టిన రెండేళ్లకు మలయాళం సినిమా దృశ్యం కోసం నన్ను సంప్రదించారు. పాపను వదిలి వెళ్లలేక ఒప్పుకోలేదు. కానీ కథ రాసేటప్పుడు నన్ను ఊహించుకుని రాశామని అన్నారు. వేరే వారితో సినిమా చేయలేమని అన్నారు. దీంతో ఒప్పుకున్నాను” అని అన్నారు.రెండో వివాహం గురించి మాట్లాడుతూ.. “”నా భర్త చనిపోయిన వారానికే నేను రెండో పెళ్లి చేసుకున్నట్లు రూమర్స్ రాశారు. వాళ్లకు కుటుంబాలు ఉండవా.. ఇలా రాస్తున్నారు అని చాలా బాధపడ్డాను. ఆ తర్వాత ఇండస్ట్రీలో ఎవరు విడాకులు తీసుకున్న నాతో పెళ్లి అని రాసేవారు. అలాంటి వార్తల వల్ల నాకు అసహ్యం వేసేది” అంటూ చెప్పుకొచ్చారు. 2009లో సాఫ్ట్ వేర్ విద్యాసాగర్ ను వివాహం చేసుకున్నారు మీనా. 2022లో ఆయన అనారోగ్యంతో కన్నుమూశారు.





## ఇది నీరు కాదు అమృతం.

ప్రతి ఇంటి వంటగదిలో ఉండే జీలకర్ర కేవలం ఆహారానికి రుచిని మాత్రమే కాదు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఒక చిన్న చిట్కాతో అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చు. ప్రతిరోజూ మనం ఎదుర్కొనే అజీర్తి, గ్యాస్, బరువు పెరగడం వంటి సమస్యలకు జీలకర్ర నీరు ఒక అద్భుతమైన ఔషధం.

సాధారణంగా భారతీయ వంటగదిలో ఉండే జీలకర్రలో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా జీలకర్ర నీరు తాగితే అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి చాలా మంచివి. జీర్ణవ్యవస్థను ఇది మెరుగుపరుస్తుంది. అజీర్తి, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. జీవక్రియను వేగవంతం చేసి, కొవ్వును కరిగించడంలో కూడా ఇది సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక.

గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా ఇది ప్రభావం చూపుతుంది. రోజువారీ జీవితంలో ఎదురయ్యే కొన్ని చిన్న ఆరోగ్య సమస్యలకు జీలకర్ర నీరు తక్షణ పరిష్కారం ఇస్తుంది. భోజనం తర్వాత ఒక గ్లాసు జీలకర్ర నీరు తాగితే అజీర్తి తగ్గుతుంది. శరీరంలో వేడి ఎక్కువగా ఉన్నవారు ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీరు తాగితే చలువ చేస్తుంది. నిద్రలేమి సమస్య ఉంటే, రాత్రి పడుకునే ముందు తాగితే మంచి నిద్ర పడుతుంది.

దగ్గు, జలుబుతో బాధపడేవారు, కొద్దిగా వేడి చేసిన జీలకర్ర నీరు తాగితే చాలా మంచిది. దీనిలో ఉండే గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మలబద్ధకం సమస్యకు కూడా ఇది ఒక మంచి పరిష్కారం. జీలకర్రలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. కాబట్టి రోజువారీ అలవాటుగా జీలకర్ర నీరు తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం.

గమనిక: ఈ కథనంలో పేర్కొన్న ఆరోగ్య చిట్కాలు, ఇంటి చికిత్సలు సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది వైద్య సలహాకు ప్రత్యామ్నాయం కాదు. ఏదైనా ఆరోగ్య సమస్యలకు సంబంధించి లేదా ఆహారంలో మార్పులు చేసుకునే ముందు, వైద్య నిపుణుడిని సంప్రదించడం తప్పనిసరి.



## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పాలు..లీటరు ధర తెలిస్తే కళ్లు తిరగాల్సిందే..!

పరిమిత సరఫరా, సవాళ్లతో కూడిన ఉత్పత్తి, ప్రత్యేక పోషణ కారణంగా ఈ జంతువు పాలు ప్రపంచంలో అత్యంత ఖరీదైనవిగా ఉన్నాయి. అవును, ప్రపంచంలోనే గాడిద పాలు చాలా ఖరీదైనవి. ఇది అధిక పోషక విలువలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఫుడ్ రిపబ్లిక్ ప్రకారం, యునైటెడ్ స్టేట్స్‌లో దీనిని విక్రయించే ఒక కంపెనీ 400 గ్రాముల (14 ఔన్సుల కంటే కొంచెం ఎక్కువ) పొడి గాడిద పాలకు %వి%169.99, 20 కిలోగ్రాముల (44 పౌండ్ల కంటే కొంచెం ఎక్కువ) పొడిగా ఉన్న గాడిద పాలకు %వి%7,999 వసూలు చేస్తుంది. యునైటెడ్ స్టేట్స్‌లో దిగుమతి చేసుకున్న గాడిద పాలను అందించే మరో కంపెనీ 3.53 ఔన్సుల పాశ్చరైజ్డ్, ఫ్రీజ్-ఎండిన ఉత్పత్తికి %వి%59 వసూలు చేస్తుంది.

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పాలు కాకుండా అత్యంత ఖరీదైన పాల ఉత్పత్తుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న మరొక ఉత్పత్తి చీజ్. గాడిద పాలతో తయారు చేసిన చీజ్, పుల్, ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పాల ఉత్పత్తి. దీనిని ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన చీజ్ అని కూడా పిలుస్తారు.

కానీ, గాడిద పాలు నిజంగా ఎందుకు అంత ఖరీదైనవి?

భారతదేశంలో గాడిద పాలు లీటరుకు దాదాపు రూ. 5,000 ధరకే లభిస్తాయి. అదు ఆవు పాల ధర లీటరుకు దాదాపు రూ. 60 మాత్రమే. మరి గాడిద పాలు అంత ఖరీదైనవి కావడానికి కారణాలు చాలా ఉన్నాయి. అందులో మొదటిది సరఫరా చాలా పరిమితం. గాడిదలు ఆవుల కంటే చాలా తక్కువ పాలను ఉత్పత్తి చేస్తాయి. ఒక ఆవు రోజుకు 12 గ్యాలన్ల వరకు ఉత్పత్తి చేయగలదు. కానీ ఒక గాడిద కేవలం 1 లీటరు మాత్రమే ఇస్తుంది. అంతేకాకుండా, గాడిదలు చాలా సున్నితమైన జంతువులు, ఒత్తిడికి గురవుతాయి. ఇది వాటి పాల ఉత్పత్తిని మరింత ప్రభావితం చేస్తుంది. పాలు కూడా త్వరగా చెడిపోతాయి. అత్యంత ప్రత్యేక లక్షణం ఏమిటంటే ఇది కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటుంది. విటమిన్ డి అధికంగా ఉంటుంది. విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లతో నిండి ఉంటుంది. ఈ పాలు రోగనిరోధక శక్తిని పెంచే, శరీరం మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉందని పలు అధ్యయనాలు వెల్లడించాయి. గాడిద పాలు ఆవు పాల కంటే మెరుగైన ఆకృతిని కలిగి ఉంటాయి. ఇది తేలికపాటిది, సూక్ష్మంగా తియ్యగా, తక్కువ క్రీమ్‌తో ఉంటుంది.

## అభిమానులకు షాక్.. భారత్-ఆస్ట్రేలియా వన్డే సిరీస్?కు కోహ్లీ, రోహిత్ దూరం..

క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆటను చూసే అవకాశం మరోసారి వాయిదా పడింది. ఆస్ట్రేలియా ‘ఎ’ జట్టుతో జరగనున్న మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌లో ఈ ఇద్దరు దిగ్గజాలు ఆడడం లేదు. ఈ సిరీస్ అక్టోబర్ చివరిలో ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు ఒక మంచి సన్నాహక సిరీస్‌గా ఉంటుందని అభిమానులు భావించారు. కానీ బీసీసీఐ ప్రకటించిన జట్టులో వారి పేర్లు లేకపోవడంతో అభిమానులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఐపీఎల్ తర్వాత వీరు అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకపోవడంతో వారి ఆటను చూసేందుకు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

ఆస్ట్రేలియా ‘ఎ’ జట్టుతో జరగనున్న వన్డే సిరీస్‌లో భారత వెటరన్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడటం లేదు. సెప్టెంబర్ 30, 2025 నుండి కాన్పూర్‌లో మూడు వన్డే మ్యాచ్‌లు జరుగుతాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) జూన్‌లో ముగిసినప్పటి నుండి ఈ ఇద్దరు భారత క్రికెట్ దిగ్గజాలు మైదానంలో కనిపించలేదు. అక్టోబర్ 19, 2025 నుండి ఆస్ట్రేలియాతో ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌లకు ఈ సిరీస్ ఉపయోగపడుతుందని అభిమానులు భావించారు. కానీ వారి పేర్లు జట్టులో లేవు.

కోహ్లీ, రోహిత్ ఆస్ట్రేలియా ‘ఎ’తో ఆడరు

బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) ఆస్ట్రేలియా ‘ఎ’తో జరగనున్న మొదటి, రెండవ, మూడవ వన్డేలకు వేర్వేరు ఆటగాళ్లతో కూడిన జట్లను ప్రకటించింది.

మొదటి వన్డే కోసం భారత్ ‘ఎ’ జట్టు

రజత్ పటిదార్ (కెప్టెన్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశ్ షేడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్నీత్ సింగ్, యుధ్వీర్



సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్.

రెండవ, మూడవ వన్డేల కోసం భారత్ ‘ఎ’ జట్టు

తిలక్ వర్మ (కెప్టెన్), రజత్ పటిదార్, అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశ్ షేడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్నీత్ సింగ్, యుధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్.

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకపోవడం వారి అభిమానులకు నిరాశ కలిగించింది. వీరు తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లో ఎప్పుడు కనిపిస్తారా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


అయితే, రోహిత్, కోహ్లీలు వచ్చే నెల చివర్లో ప్రారంభమయ్యే భారత్ %జం% ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో ఆడే అవకాశం ఉంది. ఆ మూడు 50-ఓవర్ల మ్యాచ్‌లు పెర్త్, అడిలైడ్, సిడ్నీలలో జరుగుతాయి. ముఖ్యంగా, భారత వన్డే జట్టు కెప్టెన్ అయిన రోహిత్ శర్మ కొన్ని రోజుల క్రితం తన సోషల్ మీడియాలో తాను ట్రైనింగ్ తీసుకుంటున్న ఫోటోలను, వీడియోలను అప్ లోడ్ చేశారు. ప్రస్తుతం, ఈ ఇద్దరు భారత స్టార్ ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో రిటైర్ కాని ఏకైక ఫార్మాట్ వన్డే మాత్రమే

## విరాట్, ధోనీలకు కూడా సాధ్యం కాలేదు.

ఆసియా కప్ 2025లో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. దుబాయ్ మైదానంలో 128 పరుగుల లక్ష్యాన్ని భారత్ 25 బంతులు మిగిలి ఉండగానే సులభంగా ఛేదించింది. కెప్టెన్‌గా సూర్యకుమార్‌కు ఇది 24వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్. కెప్టెన్సీలో ఆయన అద్భుతమైన రికార్డు సృష్టించారు. విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనిలకు కూడా సాధ్యం కాని రికార్డును సూర్య నెలకొల్పారు.

కెప్టెన్‌గా సూర్య అరుదైన రికార్డు

24 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో కెప్టెన్‌గా కోహ్లీ, ధోని కంటే సూర్యకుమార్ ఎక్కువ విజయాలు సాధించారు. ఇప్పటివరకు ఆయన కెప్టెన్‌గా 19 మ్యాచ్‌లు గెలిచారు. 2023లో తొలిసారిగా భారత జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నారు. మరోవైపు, కోహ్లీ 24 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో కెప్టెన్‌గా 14 మ్యాచ్‌లు మాత్రమే గెలిచారు. అయితే, ఆయన తన కెరీర్‌లో మొత్తం 50 టీ20 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించి 30 మ్యాచ్‌లు గెలిచారు. కోహ్లీ టెస్ట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుండి ఇప్పటికే రిటైర్ అయ్యారు. అత్యంత సక్సెస్ ఫుల్ కెప్టెన్‌లలో ఒకరైన ఎంఎస్ ధోని 24 టీ20 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా కేవలం 11 మ్యాచ్‌లలో మాత్రమే విజయం సాధించారు. ధోని తన కెరీర్‌లో మొత్తం 72 టీ20 మ్యాచ్‌లకు నాయకత్వం వహించి, 41 సార్లు విజయం సాధించారు. భారత కెప్టెన్‌గా 24 టీ20 మ్యాచ్‌ల తర్వాత అత్యధిక విజయాలు సాధించిన రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. ఆయన 20 మ్యాచ్‌లు గెలిచారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..